ప్రజాశక్తి

ఆదివారం 13 జులై 2025 — 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

ఇక తాడోపేడో...

- ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన ఇంజినీరింగ్ కార్మికులు
- మద్దతుగా నేటి నుంచి సమ్మెలోకి పారిశుధ్య కార్మికులు
- విజయవాడలో ఎక్కడ పనులు అక్కడే

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకునేందుకు ఇంజినీరింగ్ కార్మికులు (మెకానిక్స్, పార్కు కార్మికులు, వాటర్, వీధిలైట్లు, టౌన్‌ప్లానింగ్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితర సెక్షన్లు) సిద్ధమయ్యారు. జీఓ నెంబర్ 36 ప్రకారం రూ.21,500, అలాగే రూ.24,500 వేతనంతో పాటు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర కార్మికుల కోర్కెలను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండికేయడంతో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కార్మికులు నిర్ణయించారు. ఆ దిశగా రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలు, నగరాల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల మద్దతును కూడా కూడగట్టారు. శనివారం అర్ధరాత్రి నుంచి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న నాలుగు వేల మంది పారిశుధ్య కార్మికులు సమ్మెలోకి వెళ్లారు. ప్రభుత్వ వైఖరిని బట్టి ఈ నెల 16 నుంచి పట్టణాలు, నగరాల్లో పని చేస్తున్న రాష్ట్రంలోని 40 వేల మందికి పైగా పారిశుధ్య కార్మికులు సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించారు. ఎపి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గత నెల 25 నుంచి ప్రారంభమైన ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె శనివారం నాటికి 18వ రోజుకు చేరింది. సమ్మె చేస్తున్న ధర్నా సెంటర్‌లోనే మూడు రోజుల పాటు పనిముట్లతో పనులు చేస్తూ నిరసన, పొర్లు దండాలు, బైక్ ర్యాలీ, అర్ధనగ్న ప్రదర్శన, దేశ వ్యాప్త సమ్మెకు మద్దతుగా వంటా-వార్పు తదితర రూపాల్లో ఇంజినీరింగ్ కార్మికులు నిరసనలు తెలుపుతున్నారు. ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి ప్రవీణ్ నిత్యం దగ్గరుండి పర్యవేక్షిస్తూ సమ్మెను నిర్వహిస్తున్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె సుబ్బరావమ్మ, ఆయా సంఘాల నేతలు నిత్యం సమ్మె శిబిరం వద్దకు చేరుకుని మద్దతు తెలిపి ఉద్యమానికి సంఘీభావం తెలుపుతున్నారు. వందలాది మంది ఇంజినీరింగ్ కార్మికులు మొక్కవోని దీక్షతో, ఎక్కడా వెనుకంజ వేయకుండా, వేతనాలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించేంత వరకు తమ ఉద్యమాన్ని విరమించేది లేదని, అవసరమయితే రాష్ట్ర వ్యాప్తంగా ఆయా రంగాల్లో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులను కూడగట్టి కూటమి ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటామని నాయకులతో పాటు సమ్మె చేస్తున్న ప్రతి ఒక్క కార్మికుడు ముక్తంఠంతో చెబుతున్నారు. అయితే కార్మికుల వేతనాల పెంపు అంశంలో కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ మొండివైఖరితో ఉందని యూనియన్ నేతలు మండిపడుతున్నారు. మంత్రి వర్గ ఉప సంఘం చర్చించి, వేతనాల పెంపునకు నాలుగు రోజులు (మిగతా 2లో)



వంట వార్పు కార్యక్రమం ద్వారా నిరసన తెలుపుతున్న ఇంజినీరింగ్ కార్మికులు

కార్మికుల వంటా వార్పు

ప్రజాశక్తి-విజయవాడ: ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన వేతనాల పెంపుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. విజయవాడలో ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వంటా వార్పు కార్యక్రమంతో కార్మికులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఫెరేడషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ వంటా వార్పు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత 18 రోజుల నుంచి వందలాది మంది ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వానికి కనీసంగా చీమకుట్టినట్లుగా కూడా లేదని ధ్వజమెత్తారు. వేతనాల పెంపుపై మంత్రుల కమిటీ సానుకూలంగా ఉందని, కార్మికుల సంక్షేమం గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతూ, కార్మికులకు తీవ్ర ద్రోహం చేస్తుందని మండిపడ్డారు. వెంటనే నాయకులను చర్చలకు పిలిచి, కార్మికుల వేతనాల పెంపుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాస్, కోశాధికారి స్టీఫెన్‌బాబు, నాయకులు టి.తిరుపతమ్మ, కృష్ణవేణి, సాంబులు, సుబ్బలక్ష్మి, నల్లశ్రీను, ఎం.దుర్గారావు, చిన్న, జె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కలవపాములలో కేంద్ర బృందం పర్యటన

... వార్త 3లో

డ్రగ్స్ విక్రేతలు అరెస్టు

... వార్త 6లో



భవానీపురం సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ఆందోళనలు

వార్త 8లో

సూపర్ స్వచ్ఛత లీగ్‌లో విజయవాడ

ప్రజాశక్తి-విజయవాడ

కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను శనివారం ప్రకటించింది. స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ ఎంపికైంది. జాతీయ స్థాయిలో స్పెషల్ కేటగిరీ మినిస్ట్రీరియల్ అవార్డును విశాఖ నగరం దక్కించుకోగా రాష్ట్రస్థాయిలో మినిస్ట్రీరియల్ అవార్డుకు రాజమహేంద్రవరం ఎంపికైంది. స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ నగరంతో పాటు గుంటూరు, తిరుపతి నగరాలు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నగర ప్రజల సహకారం, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది కృషి, అధికారుల పర్యవేక్షణ కారణంగా స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో విజయవాడ నగరం సూపర్ స్వచ్ఛత లీగ్ సిటీస్ జాబితాలో నిలిచిందని అన్నారు. సూపర్ స్వచ్ఛత లీగ్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 17న దేశ రాజధాని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. నగర కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ సూపర్ స్వచ్ఛతా లీగ్ సిటీస్ జాబితాలో విజయవాడ నగరం నిలవడం చాలా సంతోషమని, ఇది కార్మికులు, ఉద్యోగుల, అధికారుల కృషి ఫలితమన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్-2024లో భాగంగా మొట్టమొదటి సారిగా సూపర్ స్వచ్ఛతా లీగ్ ప్రవేశపెట్టిన సంవత్సరంలోనే సూపర్ స్వచ్ఛత లీగ్ సిటీస్ జాబితాలో విజయవాడ నగరం ఎంపికవ్వడం గర్వకారణమన్నారు. దేశంలోని ఇండోర్, నవ్య ముంబై, సూరత్ నగరాల జాబితాలో విజయవాడ నగరం కూడా చేరినందుకు తమకెంతో సంతోషంగా ఉందన్నారు.



మేయర్ భాగ్యలక్ష్మి



కమిషనర్ ధ్యానచంద్ర

గుడివాడలో ఉద్రిక్తత

- టిడిపి, వైసిపి మధ్య ఘర్షణ
- జడ్‌పి చైర్‌పర్సన్ కారుపై దాడి

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడలో టిడిపి, వైసిపి శ్రేణులు రెచ్చిపోయాయి. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. లింగవరంలోని కె.కన్వెక్షన్‌లో వైసిపి నియోజకవర్గస్థాయి సమావేశం శనివారం జరిగింది. అదే సమయంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి శ్రేణులు భారీ ర్యాలీగా నాగవరప్పాడు సెంటర్‌కు చేరుకున్నాయి. ఈ క్రమంలో నాగవరప్పాడు సెంటర్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వైసిపి సమావేశానికి ఆహ్వానం పలుకుతూ నాగవరప్పాడు సెంటర్‌లో ఆ పార్టీ నేతలు ప్రత్యేక బ్యానర్లు (మిగతా 2లో)



ధ్వంసమైన జడ్‌పి చైర్‌పర్సన్ కారు,



నాగవరప్పాడు సెంటర్ వద్ద టిడిపి వైసిపి శ్రేణులు

ఇక తాడోపేడో...

గడువివ్వాలని మునిసిపల్ శాఖ మంత్రి, సిడిఎంఎ అధికారులు యూనియన్ రాష్ట్ర నాయకత్వానికి ఇచ్చిన హామీ పది రోజులైనా పురోగతి కనిపించడంలేదు.

ఎక్కడ పనులు అక్కడే...

విజయవాడ నగరంలో ఇప్పటికే పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. శనివారం అర్ధరాత్రి నుంచి విజయవాడ నగరంలోని నాలుగు వేల మంది పారిశుధ్య కార్మికులు సమ్మెకు దిగడంతో పారిశుధ్య పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయి నగరంపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. అత్యధికంగా ఉన్న స్లమ్ ప్రాంతాలు, తక్కువుగా ఉన్న కార్మికులతో పాటు రూపురేఖలు కోల్పోయిన డ్రైయినేజీ, పూర్తిగా దెబ్బతిన్న యూజిడి, పొంగిపొర్లుతున్న మ్యాన్‌హోల్స్‌తో పాటు వర్షాకాలం కావడంతో ఒక్క రోజుకే శానిటేషన్‌పై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది. వ్యాధులు ప్రబలే ప్రమాదమూ లేకపోలేదు. 18 రోజుల నుంచి ఇంజినీరింగ్ కార్మికుల సమ్మెతో ఆయా సెక్షన్లలో ఎక్కడ పనులు అక్కడే స్తంభించిపోయాయి. మెకానిక్స్ అందుబాటులో లేక వెహికల్ డిపోకే అత్యధిక వాహనాలు పరిమితం అయ్యాయి. సరైన వాహనాలు లేక చెత్త తరలింపు కష్టంగా ఉంది. అలాగే పార్కుల్లో పనులు స్తంభించాయి. నిర్వహణ సరిగా లేక విలువైన మొక్కలు దెబ్బతింటున్నాయి. అనేక పార్కులు కళావిహీనంగా తయారయ్యాయి. ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో బూస్టర్లు పని చేయక, వాటర్ సప్లై నిలిచిపోయి వేలాది కుటుంబాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు ఎనిమిది ట్యాంక్‌లు పని చేయక వన్‌టౌన్ మల్లిఖార్జునపేట, కొండ ప్రాంతాలకు నీటి సరఫరా కష్టంగా ఉంది. శ్రీనగర్ కాలనీ, 23వ డివిజన్ తదితర ప్రాంతాల్లో రోజుల తరబడి నీటి సరఫరా స్తంభించిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఉద్యమం ఉధృత రూపం దాల్చక ముందే ప్రభుత్వం మేల్కొని చర్చలు జరిపి, కార్మికుల వేతనాలు పెంపుపై అధికారికంగా ప్రకటన వెల్లడించాలని యూనియన్ నేతలు కోరుతున్నారు.

మొదటిపేజీ తరువాయి

గుడివాడలో ఉద్రిక్తత

ఏర్పాటు చేశారు. అలాగే మాజీ మంత్రి కొడాలి నాని అవమానిస్తూ టిడిపి నేతలు బ్యానర్లు ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు నినాదాలు చేస్తూ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారు. కొందరు టిడిపి నాయకులు వైసిపి బ్యానర్లను చించేశారు. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. కె.కన్వెన్షన్‌లోకి వెళ్లేందుకు టిడిపి నేతలు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న వైసిపి నేతలు కె.కన్వెన్షన్ నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నించారు. అక్కడే ఉన్న డీఎస్పీ ధీరజ్ వినీల్ నేతత్వంలోని పోలీసులు వారు బయటకు రాకుండా నిలువరించారు. కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఉప్పల హారిక కారును టిడిపి శ్రేణులు ధ్వంసం చేశాయి. ఆమె సమావేశానికి హాజరవ్వడానికి నాగవరప్పాడు సెంటర్ మీదుగా లింగవరం వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్పటికే నాగవరప్పాడు సెంటర్‌కు భారీగా చేరుకున్న టిడిపి శ్రేణులు ఆమె కారును అడ్డగించారు. దీంతో పోలీసులు ఆందోళనకారులను అడ్డుకుని కారును అక్కడి నుంచి పంపించారు. ఆమె వెనక్కి వెళ్లి మళ్లీ తిరిగి రావడంతో రెచ్చిపోయి కారుపై రాళ్లతో దాడి చేశారు. అతి కష్టం మీద ఆమె కారును అక్కడి నుంచి పోలీసులు మళ్లీ పంపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో నాగవరప్పాడు సెంటర్‌లో పోలీసు బలగాలు మోహరించాయి. ఉప్పాల హారికను మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమెపై జరిగిన దాడిని ఖండించారు.

జర్నలిస్టులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జర్నలిస్టులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజాసేవలో నిమగ్నం కావాలని శాసనసభలో ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సమయపాలనలేని వృత్తి జర్నలిజమని, పూర్తి సమయం ప్రజాసేవలో నిమగ్నమైన జర్నలిస్టులు వారి ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోవడం లేదన్నారు. బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ ప్రెస్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యాన శనివారం నిర్వహించిన ఉచిత కేన్సర్ నిర్ధారణ శిబిరం శనివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజ్ అధ్యక్షత వహించారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ సామాజిక సేవలో ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రవణ కుమారి, ఐజెయు జాతీయ కార్యదర్శి డి సోమసుందర్, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్‌కె బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చందు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరందించి పంటలను కాపాడాలి : రైతుసంఘం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మెయిన్ కాలవ పరిధిలో సాగునీరు అందకపోవటం వల్ల రైతాంగం చాలా ఇబ్బందులు పడుతోందని, వెంటనే సాగునీరంచాలని రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. శనివారం బంటుమిల్లిలో గుండాబత్తుల ఆంజనేయులు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరి నాట్లు వేసుకోవడానికి, వెదజల్లిన పొలాల్లో కలుపు నివారణ మందులు పిచికారీ చేశారనీ, ఈ పరిస్థితుల్లో నీరు లేకపోవడం వల్ల పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. సంబంధిత అధికారులు బంటుమిల్లి మెయిన్ కాలువకు, అనుబంధ కాలువలకు వెంటనే సాగునీరు విడుదల చేసి పంటలు కాపాడాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు 50 కేజీల బస్తాకు 100 నుండి 330 వరకు పెంచడం దారుణమని, అసలే రైతాంగానికి గిట్టుబాటు ధరలు లేక అప్పుల ఊబిలో కూరుకు పోతుంటే ఎరువుల ధరలను పెంచి మరింత భారం వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెంచిన ఎరువుల ధరలను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బంటుమిల్లి మండలం రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మలిశెట్టి శివరాం ప్రసాద్, లంకదాసుల అజయ్ ఘోష్, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధన్ రావు, కత్తివెన్ను మండల రైతు సంఘం అధ్యక్షులు పట్టపు యేసుబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : పంటలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. గుడివాడ సిపిఎంకార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలకు సాగునీరు విడుదల చేశామని ప్రభుత్వం చెబుతున్నా సాగు చేయడానికి నీళ్లు చాలక రైతులు ఇబ్బంది పడతున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా కాలువల్లో నీరు విడుదల చేయాలని అన్నారు. రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సొంటి ఉమామహేశ్వరరావు, ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు



మాట్లాడుతున్న పేర్ని నాని,పక్కన మాజీ ఎంఎల్ఎ కైలే

పక్కా ప్రణాళికతోనే వైసిపి నాయకులపై దాడులు : పేర్ని

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : కూటమి ప్రభుత్వ అరాచకాలను, ప్రజలకు ఇస్తానన్న హామీలను అమలు చేయని వైనంపై ప్రశ్నిస్తున్న వైసిపి నాయకులను ఎక్కడికి అక్కడ అడ్డుకొని దాడులకు పాల్పడడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందని కష్ణా జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. శనివారం రాత్రి మచిలీపట్నంలో తన ఇంటి వద్ద పత్రికలతో మాట్లాడారు. గుడివాడలో వైఎస్ఆర్సిపి సమావేశానికి వెళ్తున్న జిల్లా ప్రథమ మహిళా జడ్పిటిసి చైర్పర్సన్ ఉప్పల హారిక, ఆమె భర్త రాములపై దాడికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండించారు. రౌడీలు గుండాల మాదిరి టిడిపి నాయకులు కర్రలు రాడ్లతో దారి కాచి వీరంగం సష్టిస్తుంటే వందలాది పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తూ అధికార పార్టీ ఆడిస్తున్న సినిమా చూస్తున్నారన్నారు. డీఎస్పీ స్థాయి అధికారుల నుంచి ఇన్స్పెక్టర్లు ఎస్సైలు, కానిస్టేబుళ్లు వీరంగం చేసే తెలుగుదేశం పార్టీ వారికి రక్షణగా ఉంటున్నారే తప్ప, చర్యలు తీసుకోవడం లేదన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలకు పోలీస్ యంత్రాంగమే ప్రథమ సాక్షిగా మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. అడుగడుగునా వైసీపీ నాయకులను భయాందోళనలకు గురిచేసి దాడులు పాల్పడి, ప్రభుత్వాన్ని ప్రశ్నించేవాడు లేకుండా చేసుకోవాలని చంద్రబాబు కూటమి నాయకుల ఉద్దేశంగా ఉందన్నారు. పామర్రు నియోజవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పేర్ని నానికి అండగా ఆయన నివాసం వద్దే ఉన్నారు. అయితే నానిని గుడివాడ సమావేశానికి వెళ్లకుండా హౌస్ అరెస్ట్ చేశారని ప్రచారం జరుగు తుండగా అటువంటిదేమీ లేదని జిల్లా ఎస్పీ ఖండించారు.

పార్టీ నుంచి తీసేశామనడం తగదు

- ఎమ్మెల్యే తీరు మార్చుకోవాలని టిడిపి నాయకుల ఆగ్రహం
- గన్నవరం మండలం కేసరపల్లిలో అలజడి
- పోలీసుల మోహరింపు

ప్రజాశక్తి-గన్నవరం : టిడిపి కష్టకాలంలో ఉండగా జెండా భుజాన వేసుకుని ఎన్ని ఇబ్బందులొచ్చినా తట్టుకొని ముందుకు సాగాం.. ఎమ్మెల్యేగా యార్లగడ్డను గెలిపించడం కోసం నిద్రాహారాలు లేకుండా పనిచేశాం.. అలాంటి మమ్మల్ని పార్టీ నుంచి తీసేసామని చెప్పడం తగదు.. ఇప్పటికైనా మీ ఆలోచన మార్చుకొని అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని యార్లగడ్డను కోరుతున్నాం.. ఇదీ కేసరపల్లి గ్రామంలోని టిడిపి నాయకుల ఆవేదన. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గ్రామంలో పి.ఫోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సదరు కార్యక్రమానికి గ్రామములోని టిడిపి సీనియర్లను, గ్రామ పార్టీ నాయకులను ఎవరినీ పిలవలేదు. పైగా ఇళ్లకు పోలీసులను పంపించారు. దీంతో అసంతప్తి చెందిన గ్రామంలోని పార్టీ కుర్రాళ్ళు అందరూ మాజీ ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు వద్దకు వెళ్లారు. ఎమ్మెల్యే ఎందుకు ఇలా చేస్తున్నారో కలిసి అడగాలని అభిప్రాయ పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న గన్నవరం ఎస్ఐ శ్రీధర్ తన సిబ్బందితో హుటాహుటిన బసవరావు వద్దకు వెళ్లారు. అందరితో మాట్లాడి ఎమ్మెల్యే కార్యక్రమానికి ఇబ్బంది కలిగించవద్దని చెప్పారు. అందరూ ఒక చోటకు వెళితే అలజడి రేగుతుందన్నారు. పోలీసులకు సహకరించాలన్నారు. బసవరావు మాట్లాడుతూ మేం పార్టీ కోసం పని చేస్తాం తప్ప.. ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలు చేయమని చెప్పారు. యార్లగడ్డ గెలుపు కోసం తాముము చేసిన కషి నియోజకవర్గంలో అందరి నాయకులకు తెలుసన్నారు. తనతోపాటు పార్టీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావుపై మాజీ ఎమ్మెల్యే వంశీ దౌర్జన్యం చేసినా, ఇళ్లపై దాడి చేసినా తట్టుకొని టిడిపి కోసం పని చేశామని పోలీసుల దష్టికి తెచ్చారు.

పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు యార్లగడ్డ ఎక్కడ ఉన్నారు....

గ్రామ టిడిపి అధ్యక్షులు బాలకష్ణ, కార్యదర్శి మన్నే సుబ్బారావు, ఎస్సీ విభాగం నాయకులు రాజేష్ తదితరులు శనివారం రాత్రి విలేకరులతో మాట్లాడుతూ తమ బాధను వెళ్ళబోసుకున్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ కార్యక్రమాలకు మమ్మల్ని పిలవటం లేదు. గ్రామ పార్టీ పదవుల్లో నుంచి తీసేసామని, మీకు పార్టీకి సంబంధం లేదని చెప్పడం ఎంతో బాధ కలిగిస్తోందన్నారు. ఎమ్మెల్యే గ్రామాల్లోకి వస్తున్నారని పోలీసులను ఇళ్లకు పంపారు. ఇది ప్రభుత్వ ప్రోగ్రాం అని.. మీరు వెళ్లి ఏదైనా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. ఇళ్లలోనే ఉండమని చెప్పడం ఇదెక్కడి న్యాయమో అర్థం కావడం లేదన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డను గెలిపించడం కోసం పార్టీ సీనియర్ నాయకులు పొట్లూరి బసవరావు సొంత డబ్బులు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి విశేష కషి చేశారనీ, అలాంటి నాయకుడిని పార్టీతో సంబంధం లేదని అనడం ఎంతో బాధ కలిగిస్తుందన్నారు. వీటిని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ దష్టి కి సమస్య తీసుకుని వెళతామన్నారు. పార్టీ నాయకులు గొడ్డళ్ల ఏడుకొండలు, పి. శ్రీనివాసరావు, ఆర్. శ్రీనివాసరావు, ఎంపీటీసీ సొంటి కిషోర్, నాగరాజు పాల్గొన్నారు.



కేసరపల్లిలో పొట్లూరి బసవరావుతో మాట్లాడుతున్న పోలీసులు

కారు ఢీకొని బాలుడు మృతి



ప్రజాశక్తి-కంకిపాడు : కారు ఢీకొని బాలుడు మృతిచెందిన సంఘటన కంకిపాడులో శని వారం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంకిపాడులోని అంకమ్మతల్లి గుడి వీధులో ఇంటిముందు రోడ్డుపై మోక్షిత్ రెడ్డి (7)సైకిల్ తొక్కుకుంటుండగా అదే సమయంలో అతివేగంగా వచ్చిన కారు మోక్షిత్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో బాలుడిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తీసుకెళ్లగా చికిత్సపొందుతు మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కలిసి పరామర్శించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కనపర్తి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పేర్ని నాని వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-అవనిగడ్డ : పెనమలూరు, పామర్రు, అవనిగడ్డ కార్యకర్తల సమావేశాలలో మాజీ మంత్రి పేర్ని నాని కార్యకర్తలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు కూటమి నాయకులు భగ్గుమన్నారు. శనివారం టిడిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పేరు ఎత్తే కనీస అర్హత పేర్ని నానికి లేదని ధ్వజమెత్తారు. దొంగ బియ్యం కేసులో తన భార్యను అడ్డుపెట్టుకొని జైలుకు వెళ్లకుండా తప్పించుకొని తిరుగుతూ ఇతరులపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పుడిప్పుడే అభివద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని అన్ని విధాలా నష్టపరిచి పెట్టుబడులు పరిశ్రమలు రాకుండా శాంతి భద్రతల సమస్య సష్టించాలని వైకాపా నేతలు కుట్ర పండుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కర్ర సుధాకర్ ,కోడూరు మండల పార్టీ అధ్యక్షులు వన్డే శ్రీనివాసరావు, నడకుదుటి జనార్దన్ రావు, మెండు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జనసేన నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూడా పేర్ని నాని వ్యాఖ్యలను ఖండించారు. ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మతి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తక్షణమే నాని వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పేర్ని నాని వ్యాఖ్యలు బాధ్యతరాహిత్యం అన్నారు. ఈ సమావేశంలో ఏఎంసి వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, కోడూరు జనసేన మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, ఎంపీటీసీ బొప్పన భాను, పార్టీ కోడూరు చల్లపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, వీరబాబు పాల్గొన్నారు

రాజాకు పరామర్శ



ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మాతృ వియోగంతో బాధప డుతున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణం సంక్షేమ సంఘం అధ్యక్షుడు అక్కు మహంతి రాజాను మచిలీ పట్నంలోని వారి నివాస గృహం వద్ద శనివారం సాయంత్రం పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృసాద్ పరామర్శించారు. రాజా మాతమూర్తి చిత్రపటానికి పూల మాల వేసి సద్గతులు ప్రాప్తి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ,ఘన నివాళాలు అర్పించారు. ఎంఎల్ఏ తో పాటు శ్రీనివాస్ వీణం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణం కార్యదర్శి మానాపురం గౌరీ శంకర్, మీడియా కన్వీనర్ దదిరావు వర ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

కలవపాములలో కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి-ఉయ్యూరు : అభివద్ధికి చిరునామాగా కలవపాముల గ్రామం ముందుకు సాగడం అభినందనీయమని కేంద్ర పరిశీలనా బృందం అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలంలోని కలవపాములో శనివారం కేంద్ర బృందం విస్తతంగా పర్యటించింది. ముందుగా స్థానిక పశువుల ఆసుపత్రి, జడ్పీ హైస్కూల్ ,అంగన్వాడి కేంద్రం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అభివద్ధి పనులు సిసి రోడ్లు తోపాటు ఆర్బీకే, గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాల అభివద్ధిపై ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. దీనికి తోడు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మించిన గహాలను సందర్శించి లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులు సక్రమంగా అంజయ్య లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు లబ్ధిదారులు ఇచ్చిన సమాధానంతో సంతప్తి చెందిన కేంద్ర బందం ప్రతినిధి ప్రభాస్ శర్మ చివరగా గ్రామ సచివాలయాన్ని సందర్శించి గ్రామస్థాయిలో జరుగుతున్న అభివద్ధి పనులు అందుకుగాను ఖర్చు చేసిన విధివిధానాలు కేంద్ర ప్రభుత్వనిధులు సద్వినియోగం చేశారా? లేదా ? అని ,సచివాలయ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ క్రమంలో జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ఇతర ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పాఠశాలల్లో బోధన విధానాన్ని,విద్యార్థులకు అందిస్తున్న వసతులు, సౌకర్యాలు మధ్యాహ్న భోజన పథకం పై ఆరా తీశారు. ఈ పర్యటనకు జిల్లా డిఆర్డిఏ పిడి హరినాథ్ లైసెన్స్ ఆఫీసర్గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోనుగుమాటి బాలస్వామి, ఎంపీడీవో శేషగిరిరావు,, డిప్యూటీ ఎంపీడీవో ఏ ఎస్ ఆర్ కోటేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : వెలంపల్లి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : స్థానిక శివాలయం సెంటర్, సుబ్బారాయుడు వీధిలోని వైసిపి నాయకులు కొనకళ్ల విద్యాధరరావు నివాసంలో శనివారం 3వ క్లస్టర్ అధ్యక్షులు కేసరి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ చంద్రబాబు మేనిఫెస్టోపై 3వ క్లస్టర్ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఎమ్‌డి ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, 3వ క్లస్టర్ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ చంద్రబాబు గతంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. ప్రజల గడప వద్దకు వెళ్లి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ చేయించారు. ప్రజలకు కూటమి మోసాలను చేరవేసే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ హోదాల్లో పదవులు పొందిన వారు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

17న బెంట్లీ ఇన్నోవేషన్ డే

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్మార్ట్ సిటీలు, హై-స్పీడ్ రైలు నుండి డిజిటల్ నీటి వ్యవస్థలు, స్థిరత్వంతో కూడిన ఇంధన నెట్‌వర్క్‌ల వరకు మౌలిక సదుపాయాల పరంగా పరివర్తన దశలో అభివద్ధి జరుగుతుందని బ్లెంటీ సంస్థ ఇంచార్జి ఎస్. శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగానే ఈ నెల 17న ది లీలా హోటల్‌లో ఇన్నోవేషన్ డేను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ బెంట్లీ సిస్టమ్స్ నిర్వహించనుందని తెలిపారు. మౌలిక సదుపాయాల రంగాల్లో అర్థవంతమైన పురోగతిని నడిపిస్తున్న డిజిటల్ ట్విన్స్, జియోటెక్నికల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అన్వేషించడానికి ఈ సదస్సు ఉపయోగపడుతుందని అన్నారు, పరిశ్రమ, సాంకేతిక నాయకులను ఒకచోట చేర్చనుందన్నారు.. బెంట్లీ ఇన్నోవేషన్ డేలో పాల్గొనటానికి ఆసక్తి కలిగిన వ్యక్తులు బెంట్లీ ఇన్నోవేషన్ డే హైదరాబాద్ 2025 వద్ద నమోదు చేసుకోవచ్చని తెలిపారు.



రామారావుకు నివాళి

విజయవాడ : కేర్ టేకర్ చే హత్య చేయబడిన బొద్దులూరి వెంకట రామారావుకు జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం శనివారం నాడు స్థానిక ఎన్టీయార్ కాలనీలోని స్వగృహానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. గత గురువారం రాత్రి కేర్ టేకర్‌గా పనిచేస్తూ ఇంటి యజమానిని హత్యచేసి బీరువాలో గల డబ్బు, నగలు దోచుకున్న ఘటనలో నేరస్తులను కఠినంగా శిక్షించాలని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు పోలీసు అధికారులను కోరారు. ఇటీవల కాలంలో తరచుగా ఇటువంటి నేరాలు జరగటం ఆందోళన కలిగిస్తుందని, దీనిపై ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. హత్యకు గురైన రామారావు చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవి.బాబు, డి.రాంబాబు, పోట్లూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కొనసాగిన ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె



ఇబ్రహీంపట్నంలో సమ్మెలో పాల్గొంటున్న కార్మికులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రంలోని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం అర్ధరాత్రి నుంచి పూర్తి స్థాయిలో సమ్మె బాట పట్టనున్నారు. ఈ క్రమంలో కొండపల్లిలోని ఇంజనీరింగ్ కార్మికులు కూడా సమ్మె బాట పట్టనున్నట్లు సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ షెడ్ వద్ద కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్ న్యాయమైన కోర్కెల సాధన కోసం చేస్తున్న సమ్మెకు కొండపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గం, మున్సిపల్ కమిషనర్,ఎ ఇ, కొండపల్లి మున్సిపాలిటీ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తదితర సమస్యలు పరిష్కరించకపోతే నిరవదిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇంజనీరింగ్ కార్మికుల మేస్త్రి యం వాసు, కార్మికులు వి శ్రీను, కరెంట్ శ్రీను, సుబ్బారావు, జోజి, టి డోమిక్ రాజు, అప్పలరాజు, నరేష్, దుర్గారావు , రవి, హనుమంతు, రాజేష్, పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు నిరసన ప్రదర్శన ఉధృతంగా సాగింది. శనివారం ప్రదర్శన చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సి హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఈ కార్యక్రమంలో సిఐటియు నాయుకులు కె.గోపాల్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి దసవరపు సైదా, పరిమి రవి, శ్రావణ్ కుమార్, దారెల్లి అశోక్, కండెల శ్రీను, దాసు,బ్రహ్మం, కార్మికులు పాల్గొన్నారు. **తిరువూరు :** తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు చెవిలో పువ్వు పెట్టుకుని ఇంజనీరింగ్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. గత నెల ఆరో తేదీ నుండి వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభు త్వం పట్టించుకోకపోవడం వల్ల ఈనెల 12 అర్ధ రాత్రి నుండి సమ్మెలో వెళ్తున్నట్లు ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ బాజీ, కందుల శ్రీను తెలిపారు.



తిరువూరులో ఆందోళన చేస్తున్న కార్మికులు



నందిగామలో సమ్మె చేస్తున్న కార్మికులు, మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్

విజ్ఞానదాయకంగా సుజికాన్-2025 వాక్‌థాన్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడ అసోసియేషన్ ఆఫ్ జెనైటో యూరినరీ సర్జన్స్ ఆధ్వర్యంలో, ప్రశాంత్ హాస్పిటల్ కేంద్రంగా నిర్వహిస్తున్న సుజికాన్-2025లో శనివారం ఓ విభిన్న ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రోస్టేట్ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాకథాన్ నిర్వహించారు. ఎయిమ్స్ నుంచి సీకే కన్వెన్షన్ వరకు మొత్తం రెండున్నర కిలోమీటర్లు సాగిన ఈ యాత్ర విజ్ఞానదాయకంగా జరిగింది. ఈ వాక్‌థాన్‌ను ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమర్నాథ్ సింగ్, ఏఎస్యు ప్రెసిడెంట్ డాక్టర్ చెంగల్రాయన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజికాన్-2025 ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ సి.వి. సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ధీరజ్ కాసరనేని మీడియాతో మాట్లాడుతూ 36వ సదరన్ యూరాలజిస్ట్స్ అసోసియేషన్ వార్షిక సదస్సు (సుజికాన్-2025) యూరాలజీ చికిత్సా రంగంలో కీలక మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. దేశంలోని వివిధ



రాష్ట్రాలకు చెందిన దాదాపు 1000 మంది యూరాల జిస్టులు, ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. ప్రధాన యూరాలజికల్ సబ్ స్పెషాలిటీల్లో 50కి పైగా శాస్త్రీయ సెషన్‌ల నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మాస్టర్ క్లాస్‌లు, ఆచరణాత్మక అభ్యాసంతో సహా 8 కేంద్రీకృత ఉప స్పెషాలిటీ సమావేశాలు కొనసాగుతున్నట్లు చెప్పారు. సదస్సులో తొలిరోజైన శుక్రవారం సైంటిఫిక్ సెషన్స్ తో పాటు ఆరు సర్జరీ లైవ్ వర్క్‌షాపులు జరిగాయి. కార్యక్రమంలో ప్రశాంత్ హాస్పిటల్ చైర్మన్, డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్ కాసరనేని, కోశాధికారి డాక్టర్ జి. అజయ్ కుమార్, సైంటిఫిక్ కమిటీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ పి. శ్రీమన్నారాయణ, సోగస్ ఏపీ-తెలంగాణ కార్యదర్శి డాక్టర్ జి. శ్రీనివాసరావు, వాగస్ అధ్యక్షుడు డాక్టర్ జి. రవిశంకర్, సుజికాన్-2025 చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ సి. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ దంపతులకు సన్మానం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామంలో జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన ఐలపోగు రాజేశ్వరి దంపతులకు శనివారం సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వైసీపీ సీనియర్ నాయకులు రాంబాబు మాట్లాడారు. రాజశ్రీ కుమారులు ఐలుపొగు రాజేష్ పాల్ ఒక పాస్టర్‌గా పెనుగంచిప్రోలు మండలంలోని కొన్ని గ్రామాల్లో మందిరాలు స్థాపించారని, పేదలకు అనేకమార్లు వస్త్రాలు, దుప్పట్లు, వృద్ధులకు సహాయసహకారాలు అందించారని తెలిపారు.

సామాజిక భవన నిర్మాణం జరిగేనా?

ఎస్‌సి వాడలో నిధులు మంజూరు చేసినా ప్రారంభం కాని పనులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ మాదిగలకు సామాజిక భవన నిర్మాణం కలగానే మిగిలి పోతుంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉన్న ఎస్సీ వాడల్లో అతి పెద్దవైన వాటిల్లో రెడ్డిగూడెం దళితవాడ కూడా ఒకటి. ఈ దళితవాడలో ఇళ్లు ఇరుకైనవిగా ఉంటూ ఎలాంటి శుభ కార్యాలు, సామాజిక కార్యక్రమాలు చేసుకోవాలన్నా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషయమై గత 20 ఏళ్లుగా ఎంపిలు, ఎమ్మెల్యేలు, అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజా సంఘాలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే వసంత వెంకట కష్ణప్రసాదుకు పలు మార్లు మెమోరాండం సమర్పించగా గత ఎన్నికలకు ముందు 75 లక్షల రూపాయల మంజూరు కై సిఫారసు చేసి నిధులు మంజూరు చేయించారు.

నిధులు మంజూరైనా నిర్మాణం లేదు

మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాదు ద్వారా నాడు 75 లక్షల రూపాయలు మంజూరు అయినప్పటికీ ఎన్నికల ముందు మంజూరైన పనులు చేస్తే బిల్లులు కావు అనే సందేహంతో ఈ సామాజిక భవన నిర్మాణం చేపట్టడానికి ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ఇది అడుగున పడిపోయింది. ఈ లోపు సార్వత్రిక ఎన్నికలు రావడం, కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు అధికారంలోకి రావడంతో మరలా ఇదే అంశంపై స్థానిక ఎస్సీ నాయకులు మాతంగి రామారావు, చాట్ల బాబురావు, అచ్చియ్య బందం ఎమ్మెల్యే వసంత వెంకట కష్ణ ప్రసాదు కు ఈ సామాజిక భవన నిర్మాణం గురించి మరియు స్థానిక సమస్యపై కూడా వివరించి విన్నవించారు. అయితే దీని పై ఎలాంటి కదలికలు లేకపోవడంతో స్థానిక ఎస్సీ మాదిగలు నిరాశలో ఉన్నారు.

ఆక్రమణలకు గురౌతున్న సామాజిక భవన నిర్మాణ స్థలం

ఇక రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఎస్సీ ఏరియాలో వాగుఒడ్డుగూడెం ప్రాంతంలో సామాజిక భవనం కోసం ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలానికి పడమర వైపు, దక్షిణం వైపున సిమెంట్ రోడ్లు నిర్మాణం జరగడంతో ఆ ఖాళీ స్థలం పల్లంగా ఉండి మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు చేరి ప్రమాదకరంగా ఉండేది. ఇదే విషయాన్ని నాడు పత్రికల్లో ప్రముఖంగా ప్రచురించాయి. దీంతో ప్రస్తుత సర్పంచి గెలిచిన తొలినాళ్ళలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు సూచనల మేరకు పల్లంగా ఉండి మురుగుతో దుర్గంధం వస్తున్న నీరును తొలగించి పల్లంగా ఉన్న ప్రాంతంలో మట్టితోలడంతో నేడు ఉన్న స్థితికి చేరింది. దీనికి సర్పంచి భర్త దివంగత మల్లాది సామేలు చొరవ తీసుకున్నారు. ప్రస్తుతం ఇది కొద్ది కొద్దిగా ఆక్రమణలకు గురౌతుంది. ఇక్కడ సుమారు 20 నుంచి 25 సెంట్లు ప్రభుత్వ భూమి గ్రామ కంఠం గా ఉంది. ఈ స్థలం లోనే సామాజిక భవన నిర్మాణం కట్టవలసి ఉంది. అయితే ఈ స్థలాన్ని కొందరు కొద్ది కొద్దిగా ఆక్రమించుకోవడం జరుగుతుంది. ఇలా ఎవరికి వారు దురాక్రమణ చేస్తున్నప్పటికీ పట్టించుకునే అధికారిగానీ, ప్రజా ప్రతినిధులు గానీ లేరు. కనీసం ఉన్న స్థలాన్ని ఆక్రమణలకు గురికాకుండా చూసి త్వరితగతిన సామాజిక భవన నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు, ఎస్సీ మాదిగలు కోరుతున్నారు.



ఎంఎల్ఏకు వినతిపత్రం ఇస్తున దృశ్యం (ఫైల్)

అంగన్వాడీలపై యాప్‌ల భారం తొలగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారావమ్మ

ప్రజాశక్తి-ఉయ్యూరు : అంగన్వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న యాప్లన్నింటిని ఒక్కటిగా ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉయ్యూరు పట్టణంలో శ్రామిక భవనం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విస్తత సమావేశం శనివారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సుబ్బారావమ్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై గంటకో యాప్ ను రూపొందించి అంగన్వాడీ కార్యకర్తలను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. పాలకులు, అధికారుల ఒత్తిడితో కార్యకర్తలు అనారోగ్యంతో పాటు గుండె జబ్బుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమన్వయం చేయటం పరిపాటి కానీ ప్రతి విషయానికి యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని వేధించటం సరికాదన్నారు. కొన్ని ప్రాంతాల్లో సిగ్నల్స్ లేక అంగన్వాడీ కార్యకర్తలు అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించాలన్నారు. స్థానికంగా అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించలేని గుడ్డి ప్రభుత్వాలు అధిక బారాల మోపి వారిని మరింత అప్పుల ఊబిలోకి దించుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వం అరకొర మెనూ చార్జీలు అమలు చేస్తూ వాటిని సైతం నెలలు తరబడి ఇవ్వకపోవడంతో నెలకు సుమారు మూడువేల రూపాయలు అంగన్వాడి కార్యకర్తలు అప్పులు చేసి మరి చిన్నారులకు లబ్ధిదారులకు భోజన వసతి కల్పించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. స్కీమ్ వర్కర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను దగా చేస్తుందని ఏళ్ళ తరబడి విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంచారమ్మ, రమాదేవి, సిఐటియు జిల్లా నాయకులు బూర సుబ్రహ్మణ్యం , అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు రజీనా రాణి, లక్ష్మీ,, సువర్ణ లత , లక్ష్మీ ప్రసన్న ,రమాదేవి, వాణి తదితరులు పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి వెండి బహూకరణ

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రకాశం జిల్లా, కందుకూర్ వాస్తవ్యులు తాళం నితిన్ కుమార్ కుటుంబ సభ్యులు స్వామివారికి భక్తితో శనివారం వెండి సమర్పించారు. 2 కేజీల 300 గ్రాములు బరువు కలిగిన వెండి బిస్కెట్లు -11, సగం బిస్కెట్ -1, చిన్న ముక్కలు -3, చిన్న గుండు -1 (సుమారుగా 2 లక్షల 25 వేల రూపాయలు) స్వామి వారికి కానుకగా ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావుకి అందజేశారు. దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉపపర్యవేక్షణ అధికారి బొప్పన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



మృతుడి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్

మృతుని కుటుంబసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి చల్లపల్లి : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమాని, మైనార్టీ సెల్ నాయకులు అబ్దుల్ బాబులును వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజవకర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శనివారం పరామర్శించారు. బాబుల్ కుమారుడు, స్థానిక ప్రధాన సెంటర్లో టీస్టాల్ నిర్వాహకుడు మున్వర్(46) ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆయన కు భార్యా, ఇద్దరు కుమారులు ఉన్నారు. స్థానిక కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం సమీపంలో వారి గహానికి వెళ్ళి బాబులు, మున్వర్ కుటుంబ సభ్యులను సింహాద్రి రమేష్ బాబు ఓదార్చారు. మున్వర్ చనిపోవటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మోపిదేవి ద్వారకానాద్, వెనిగళ్ళ తారక జగదీష్, అవనిగడ్డ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు అర్షద్, యడ్ల జగదీష్, జి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

- కెయు ఉపకులపతి ఆచార్య కె. రాంజీ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవలసిన అవసరం చాలా ఉందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఆంగ్ల భాష విభాగం సహా ఆచార్యులు డా. ఏం కోటేశ్వరరావు ఆధ్వర్యములో లేడియాంప్థిల్ సాంఘిక సంక్షేమ కాలేజ్ బాలికల వసతి గహం - 2 లో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ రంగం లో విస్తత అవకాశాలు లభిస్తున్న తరుణంలో కమ్యూనికేషన్స్, సాఫ్టు స్కిల్స్ నేర్చుకోవలసిన అవసరం చాలా ఉందన్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా క్రమం తప్పకుండా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను నిర్వహిస్తూ వందలమందికీ కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తున్న కెయూ సహా ఆచార్యులు డా. కోటేశ్వరరావు ను ఉపకులపతి ఆచార్య కె రాంజీ అభినందించారు. కెయూ ఆంగ్ల విభాగం సహా ఆచార్యులు డా. ఏం కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి ఇక్కడ చదువుతున్న బాలికలకు ఆంగ్ల భాష పై పట్టు సాధించే ప్రక్రియలో భాగస్వాములు చేయడం కార్యక్రమ ఉద్దేశమన్నారు. స్టార్ విద్యాసంస్థల అధినేత శ్రీరామ్ చేయూత తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, కష్ణా విశ్వవిద్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెయు ఉపకులపతి రాంజీ



మాట్లాడుతున్న గండికోట సమ్మక్క

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మధ్యాహ్న భోజన కార్మికులకు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని యూనియన్ కార్యదర్శి గండికోట సమ్మక్క అన్నారు. జిల్లా ఆరో మహాసభలు బుట్టాయిపేట సిఐటియు కార్యాలయంలో వనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరైనా అతి తక్కువ వేతనాన్ని పనిచేస్తున్నారంటే వాళ్లు మధ్యాహ్న భోజన కార్మికులేనని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో వంట ఏజెన్సీ నిర్వహిస్తున్న మహిళలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి విద్యార్థులకు భోజనం పెడుతున్నారని వారి మనోవేదన అర్థం చేసుకొని ప్రభుత్వం నెలనెలా సకాలంలో బిల్లు చెల్లిస్తూ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక : మధ్యాహ్న భోజన జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలుగా పొన్నూరు లక్ష్మీ దివ్యవాణి, కార్యదర్శిగా గండికోట సమ్మక్క, కోశాధికారిగా పి రమాదేవి, జిల్లాలోని అన్ని మండలాల నుంచి ప్రాతినిధ్యం వహించేలా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ధనశ్రీ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తాడంకి చంద్రపాల్, మండల సిఐటియు కన్వీనర్ చిరువోలు జయరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి:** ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న వంట కార్మికులకుపెండింగ్ వేతనాలు, ఖర్చులు వెంటనే చెల్లించాలని ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ శివారు సాలిపేటలోని వంట శనివారం కార్మికుల ఇళ్లను శనివారం సందర్శించిన ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా వేతనాలు అందక పోవడంతో వంట కార్మికుల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వంట ఏజెన్సీ లకు ప్రభుత్వం సరైన సమయానికి వేతనాలు, ఖర్చులు చెల్లించకపోవడం వల్ల వంట కార్మికులు అప్పులు చేసి విద్యార్థుల ఆకలి తీరుస్తున్నారన్నారు. కార్మికులకు చెల్లించవలసిన వేతనాలు, ఖర్చులు చెల్లింపులు మరింత ఆలస్యం అయితే మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణ మరింత కష్టం అయ్యే అవకాశం ఉందని విచారం వ్యక్తం చేశారు. వంట కార్మికుల ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే వేతన బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం : ఎంఎల్ఎ కాగిత

ప్రజాశక్తి-గూడూరు : పెడన నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. శనివారం బల్లిపర్రు లాకుల వద్ద సాగునీటిని విడుదల చేసిన సందర్భంగా గూడూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కష్ణప్రసాద్ మాట్లాడారు. పెడన నియోజవర్గం లోని నాలుగు మండలాలకు సాగునీరు అందిస్తామని, రైతులెవరు అధైర్య పడవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్లు పోతన స్వామి, నెక్కంటి భాస్కరరావు, బొర్రా కాశీ, పెడన జడ్పిటిసి అర్జా నగేష్, కునపరెడ్డి వీరబాబు,గోపి నాగ బాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్

బెల్ట్‌షాపులతో కుటుంబాలు గుల్ల

- మంత్రి ఆదేశాలు పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : బెల్టుషాపులతో కుటుంబాలు గుల్లవుతున్నాయి. బెల్టుషాపుల వల్ల తమ కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులుపడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బందరులోనిఎక్సైజ్ జిల్లా కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న బలరామునిపేటలో బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని, తమ భర్తలు రోజంతా బెల్ట్ షాపులలో పూటుగా మద్యం సేవిస్తూ రోజంతా కష్టపడి సంపాదించిన కూలీ డబ్బులను వధా చేస్తున్నారని ఎక్సైజ్ అధికారులకు విన్నవించినా ఫలితం కనిపించడంలేదని మహిళలు వాపోతున్నారు. ఇదే విషయాన్ని ఇటీవల సుపరిపాలనపై కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు విన్నవించారు. మంత్రి కొల్లు రవీంద్ర మహిళలు విన్నవించిన సమస్యకు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం బెల్టుసాపులు లేకుండా చూడాలని మంత్రి ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. అయితే ఎక్సైజ్ అధికారులు, బలరాముని పేట బెల్ట్ షాపులపై మహిళలు లేవనెత్తిన సమస్యను పూర్తిగా పెడచెవిన పెట్టారు. తమ సమస్యపై మంత్రికి విన్నవించుకొని దాదాపు పక్షం రోజులు గడుస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానిక మహిళలు వాపోతున్నారు. ఇప్పటివరకు బలరాముని పేటలో బెల్ట్ షాపు దుకాణాలపై తనిఖీలు చేపట్టలేదని మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేశారు.



సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్తున్న స్థానిక మహిళలు (ఫైల్‌ఫోటో)



వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

పొగాకు, డ్రగ్ రహిత విద్యాసంస్థలే లక్ష్యం

పాన్ షాపులు, రిటైల్ షాపులపై దాడులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పొగాకు, డ్రగ్స్ రహిత విద్యాసంస్థలు లక్ష్యంగా ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్‌ను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఈగల్ డైరెక్టర్ ఆకే రవికృష్ణ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు సుమారు ఆరువేల పాన్ షాపులు, రిటైల్ షాపులు తనిఖీలు చేయడం జరిగిందని, ఏడున్నర లక్షల రూపాయల జరిమానాలు విధించామని చెప్పారు. విజయవాడ పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్ లోని సిద్దార్థ ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నలంద విద్యానికేతన్ స్కూల్‌కు వంద మీటర్ల లోపు ఉన్న పాన్ షాప్ లు, రిటైల్ షాపులను ఈగల్ డైరెక్టర్ ఆకే రవికృష్ణ, డిప్యూటీ పోలీస్ కమిషనర్ కె.జి.వి.సరిత తనిఖీ చేసినట్లు తెలిపారు. గుట్కా, ఖైనీ, సిగరెట్‌లు వంటి పొగాకు ఉత్పత్తులు విక్రయించడాన్ని గుర్తించామని, విద్యాసంస్థలకు వంద మీటర్ల లోపు పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని వ్యాపారులను హెచ్చరించి వారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈగల్ డైరెక్టర్ ఆకే రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్‌ను పోలీసు, ఈగల్ బృందాలు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. గత వారం రోజులుగా ఆరు వేల పాన్‌షాప్‌లు, రిటైల్ ఔట్లెట్‌లలో తనిఖీలు చేసి హెచ్చరికలు చేశామని, ఏడున్నరలక్షల రూపాయల జరిమానాలు విధించామని తెలిపారు. పొగాకు ఉత్పత్తులు ఎక్కడ అమ్మకూడదు అనేది చట్టంలోని సెక్షన్ ఆరు బిలో స్పష్టంగా పొందుపర్చినట్లు తెలిపారు. ఎక్కడైనా పొగాకు ఉత్పత్తులు అమ్ముతుంటే 197కు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లా పోలీస్‌లు కూడా ఈ డ్రైవ్‌లో పెద్ద ఎత్తున అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు.

జగ్గయ్యపేట కోర్టు, సబ్ జైలు సందర్శన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణా జిల్లాలోనీ కోర్టుల పనితీరు, సబ్ జైళ్ల నిర్వహణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి జగ్గయ్యపేట కోర్ట్ ప్రాంగణం, సబ్‌జైలు ను సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బంది నుండి వివరాలు సేకరించారు. జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు మంజూరు దశలో ఉన్న సబ్ కోర్ట్ దస్త్రంపై త్వరితగతిన నివేదికను హైకోర్టు వారికి అందజేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కె.వి.రామకృష్ణయ్య, నందిగామ న్యాయమూర్తి షేక్ రియాజ్, జగ్గయ్యపేట కోర్ట్ సిబ్బంది. జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ వెల్ఫేర్ వింగ్ పర్యవేక్షకుడు గండికోట శ్రావణ్ కుమార్, న్యాయవాదులు దాసరి నాగేశ్వరావు, దామల సంతోష్, కారుపాటి వీరాస్వామి, మన్నెం మురళి తదితరులు పాల్గొన్నారు.

జడ్జికి న్యాయవాదుల సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ సబ్ జైల్ తనిఖీ నిమిత్తం విచ్చేసిన కృష్ణాజిల్లా ప్రిన్సిపల్ జడ్జి, కృష్ణాజిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ గుత్తల గోపిని కోర్టు హాలులో నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కెవి కృష్ణయ్య, 16వ అదనపు జిల్లా జడ్జి పి.శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి వి.సత్య లక్ష్మి ప్రసన్న, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్, ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, బార్ జాయింట్ సెక్రెటరీ ఉప్పులూరి డేవిడ్ రాజ్, లైబ్రేరియన్ షేక్ ఆజాద్, బార్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కస్తాల చరణ్, సీనియర్ న్యాయవాదులు యర్రంరెడ్డి బాబురావు, బొందలపాటి రామకష్ణ, మన్నెం నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోర్టులో ఉన్న సమస్యల గురించి

కెబిఎన్‌లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : యువతరంలో ఉత్సాహం, చైతన్యం, ఆత్మవిశ్వాసం, ప్రపంచాన్ని మార్చగల శక్తి కలిగి ఉన్నాయని, వారి ఆలోచనల ఆయుధాలతో విజయాన్ని తేలికగా సాధించగలరని కృష్ణా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రాంజీ అన్నారు. కె.బి.ఎన్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే, ప్లేస్ మెంట్ డే శనివారం వేడుకగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాంజీ మాట్లాడుతూ చదువుని మించిన శక్తి ప్రపంచంలో లేదన్నారు. ప్రయత్నించడం మానుకోవటమే నిజమైన అపజయం అని, పరాజయాలను సాకుగా చూపించి నిస్తేజంగా మారటం తగదని విద్యార్థులకు సూచించారు. యువత సాంకేతికత, కమ్యూనికేషన్, సృజనాత్మకతలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధునాత సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు విద్యను అందించటం కోసం కెబిఎన్ కళాశాల చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ నైతిక విలువలు, సంస్కారం, దేశభక్తి మాత్రమే చదువుకు పరిపూర్ణత్వం తీసుకువస్తాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో 17 కోర్సుల్లో 579



పట్టాలు, ప్లేస్‌మెంట్ పరంగా 389 మంది డిగ్రీ విద్యార్థులకు, 124 మంది పి.జి విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఉన్నత విద్య, లక్ష్యసాధన మీద దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. కెరీర్ పరంగా విద్యార్థులకు తగిన సూచనలు చెయ్యటానికి కాలేజీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, డాక్టర్ కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

15న ముఠా వర్కర్స్ యూనియన్ సభ

ప్రజాశక్తి - తిరువూరు : హమాలీ (ముఠా) వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా 4వ మహాసభ జులై 15న తిరువూరులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు తెలిపారు. మహాసభ కరపత్రాలను శనివారం తిరువూరులో ముఠా కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ఎస్సీ భద్రం మాట్లాడుతూ ముఠా కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ముఠా వర్కర్స్ యూనియన్ నిరంతరం పోరాడుతుందన్నారు. తిరువూరులో జరగబోయే జిల్లా మహాసభకు ముఠా కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పిఎసిఎస్ చైర్మన్ల నియామకం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం మండలంలోని రెండు పిఎసిఎస్ చైర్మన్ లను నియమించినట్లు శనివారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. మైలవరం కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా మైలవరానికి చెందిన కరెడ్ల వెంకటనారాయణ, మర్సుమల్లి పిఎసిఎస్ అధ్యక్షులుగా కిలారు సత్యనారాయణలు, నియమితులయ్యారు. మైలవరం మండలంలో మొత్తం ఏడు పిఎసిఎస్ ఉండగా రెండు పిఎసిఎస్‌లకు మాత్రమే చైర్మన్ లను ప్రకటించారు.

కాపులను బీసీలుగా గుర్తించాలి

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : కాపులను బీసీలుగా గుర్తించాలని కోరుతూ చిత్తూరు నుంచి రాజధాని అమరావతి వరకు పాదయాత్ర చేస్తూ వస్తున్న ఆంధ్రప్రదేశ్ బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సానా ప్రసాద్ శనివారం భవానీపురంలో ప్రముఖ రాజకీయ నాయకులు శ్రీనివాస్ కుమార్‌ను కలిసి కాపు రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సానా ప్రసాద్ మాట్లాడుతూ అనేక రకాలుగా కాపు తెలగ బలిజ ఒంటరి కులాలను బీసీల్లో చేర్చాలని ఉద్యమాలు జరిగాయని, 1994లో నాటి ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 30 ఇచ్చినా అది అమలకు నోచుకోకపోవడం దారుణమని అన్నారు. ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ కాపు తెలగ బలిజ ఒంటరి కులాలు వారు అత్యధికంగా పేద వర్గాలు గానే ఉన్నారని, వారిని వెంటనే బీసీ లుగా గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అల్లం పూర్ణ రెడ్డిపల్లి సురేష్ పలువురు కాపు నాయకులు పాల్గొన్నారు.

డ్రగ్స్ విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి - విజయవాడ : నార్కోటిక్ డ్రగ్ (ఎండిఎంఎ) విక్రయిస్తున్న ఒకరు, డ్రగ్‌ను స్మోకింగ్ చేస్తున్న ఇద్దరినీ అజిత్‌సింగ్‌నగర్ పోలీస్టేషన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లా కపిలేవ్వరపురం మండలం, కడార్‌లంక గ్రామానికి చెందిన గవర శ్రీ రామవెంకట మణికంఠ విజయవాడ సమీపంలోని విట్ కళాశాలలో విద్యనభ్యశించి, ఇక్కడే ఫ్యాకల్టీలో పని చేస్తున్నాడు. ఐదు గ్రాముల నార్కోటిక్ డ్రగ్‌ను హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దేశబోయిన ఆకాష్ వర్ధన్, విజయవాడ రూరల్ అంబాపురానికి చెందిన శివకుమార్ కౌశిక్‌కు విక్రయించాడు. కొనుగోలు చేసిన డ్రగ్‌ను మణికంఠ, శివకుమార్ ఇద్దరూ స్మోకింగ్ చేస్తున్న సమయములో పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎ.ఎస్.నగర్ పరిధిలోని నందమూరినగర్‌లోని తోటవారీ వీధి 9వ లైన్‌లో ఈ ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఐదు గ్రాముల నార్కోటిక్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకొని, డ్రగ్ విక్రయిస్తున్న శ్రీరామ వెంకట మణికంఠను కోర్టుకు హాజరుపరచగా, స్మోకింగ్ చేస్తున్న మరో ఇద్దరికి నోటీసులిచ్చి పంపించారు. డ్రగ్ అమ్ముతూ పట్టుబడిన నిందితుడికి, కోర్టు విచారణలో నిర్ధారణ అయితే 10 నుంచి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. బెంగుళూరు నుంచి విద్యార్థుల ద్వారా ఈ డ్రగ్ ఇక్కడికి సరఫరా అవుతుందని, దానిని ఈ ప్రాంతంలో విక్రయించడం జరుగుతుందని విట్ కళాశాలలో పని చేస్తున్న నిందితుడు శ్రీ రామ వెంకట మణికంఠం వెల్లడించాడు. అలాగే డ్రగ్ స్మోకింగ్ చేస్తున్న దేశబోయిన ఆకాష్ విజయవాడ సమీప విట్ కళాశాలలో చదివి, ప్రస్తుతం హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. మరొక నిందితుడు అంబాపురానికి చెందిన శివకుమార్ కౌశిక్ ఇంటర్ వరకు చదివి ప్రస్తుతం ఒక ల్యాబ్‌లో పని చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడయినట్లు స్టేషన్ సిఐ వెంకటేశ్వరరావు వివరించారు. డ్రగ్ ఒక్కొక్క గ్రాము ఖరీదు రూ.15వేల నుంచి 20వేలు వరకు ఉంటుందని పోలీసు అధికారులు వెల్లడిస్తున్నారు. నార్కోటిక్ డ్రగ్ కలిగి ఉండి, స్మోకింగ్‌చేస్తున్న వీరిపై సెక్షన్ 22 ప్రకారం కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. విక్రయిస్తున్న వ్యక్తిని కోర్టుకు తరలించగా, స్మోకింగ్ చేస్తున్న ఇద్దరినీ నోటీసులిచ్చి పంపించినట్లు పోలీసులు వివరించారు. **తిరువూరు :** గంజాయిని వినియోగిస్తున్న నలుగురు యువకులను శనివారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. స్థానిక కోకిలంపాడు రోడ్డులోని సిరి వెంచర్ ప్రాంతంలో నలుగురు యువకులు గంజాయి పంచుకుని వినియోగిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు తహాశీల్దార్ ఎం.ఉదయ్ భాస్కర్, విఆర్ఒలు పోలీస్ సిబ్బందితో కలిసి అకస్మాత్తుగా దాడి నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. నలుగురిపై కేసు నమోదు చేసి తిరువూరు కోర్టులో హాజరు పరిచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.


తిరువూరులో పోలీసుల అదుపులో ఉన్న గంజాయి విక్రేతలు

కార్మికుడికి పరామర్శ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ ఐదవ సచివాలయ పరిధిలో మంచినీరు విడుదల చేసే కార్మికుడు జిల్లేపల్లి బాబు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి హాస్పటల్‌లో పరామర్శించారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో 5వ వార్డు వైవై కాలనీలో స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఇంటింటికి తిరిగి ఈ సంవత్సరకాలంలో ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయి : మండలంలోని వేముల నర్వ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు డీసీ కెనాల్ చైర్మన్ చిట్టూరి సుభాష్ పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం శ్రీ దుర్గా శివ సాయి సేవా సమితి వారు గిరి ప్రదక్షిణ చేసి శ్రీ స్వామివారి దర్శనం చేసుకున్నారని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహక అధికారి, ధర్మకర్తల మండలి చైర్మన్ భరద్వాజ్ తెలిపారు.

అన్నదాత సుఖీభవకు దరఖాస్తులు

ప్రజాశక్తి - వత్సవాయి : అన్నదాత సుఖీభవకు మండలంలో పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి నారాయణ తెలిపారు. రైతులు పాస్ పుస్తక జిరాక్సు, ఆధార్ కార్డు జిరాక్స్, లతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో వైయస్సార్ ప్రభుత్వంలో అందించిన టిటిడి నిధులతో నిర్మించిన గంగమ్మ తల్లి గుడికి దాతల సహాయంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు రూ.25వేలు, గ్రామ నాయకులు సహాయం తోటి జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సమక్షంలో కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పానుగంటి బ్రహ్మానాయుడు, మండల ఎస్సీ సెల్ పాతకోటి ఉదయభాను, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, మాజీ సర్పంచ్ యానాల గోపి, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పాలనపై కరపత్రాలు పంపిణీ



కంకిపాడులో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బోడే ప్రసాద్



అవనిగడ్డ మండలంలో కరపత్రాలు పంచుతున్న దృశ్యం

ప్రజాశక్తి-కంకిపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా కంకిపాడులో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ శనివారం పర్యటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్ హాజరై కూటమిపాలన గురించి వివరించారు. అనంతరం బోడె ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక్క సంవత్సరంలోనే కంకిపాడు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని, రోడ్లు డ్రైనేజీలు పనులు పూర్తి చేశామన్నారు. ఈ ప్రభుత్వం అభివద్ధితో పాటు సంక్షేమం కూడా అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనూష, గ్రామ సర్పంచ్ బి రమణ, ఉపసర్పంచ్ చిరంజీవి, అగ్రికల్చర్ ఏవో సుధారాణి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నె దానయ్య, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతత్వంలోని తమ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ గత ఏడాదికాలంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఇన్చార్జ్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, కసర్నేని రంగబాబు, పుట్ట సురేష్, తంగిరాల శ్రీనివాస్, తెలుగు యూవత నాయకులు పరుచూరి నరేష్, కొసరాజు సాయిరాం, జనసేన నాయకులు చీమాట రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీ నేతలను రప్ప రప్ప చేసినా వారికి బుద్ధి రాలేదని టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు విమర్శిం చారు. శనివారం అవనిగడ్డ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో సుపరిపా లనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాత్రి అవనిగడ్డలో జరిగిన వైసీపీ సభలో పేర్ని నాని వ్యాఖ్యలకు శ్రీనివాసరావు తీవ్రంగా స్పందించారు. బియ్యం అక్రమ రవాణా కేసులు ప్రభుత్వానికి రూ కోటి రూపాయల రికవరీ కట్టిన పేర్ని నాని కూడా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులకు ప్రజల్లో తిరిగే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, టీడీపీ మోపిదేవి, నాగాయలంక, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ రావు, నిండు లక్ష్మణరావు, బం డే శ్రీనివాసరావు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ** : ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం అద్వితీయ పాలన అందించి రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల మన్ననలు అందుకుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం పట్టణంలోని 19, 20, 23, 24 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే రాము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు పిన్నమనేని బాబ్జి, పంద్రాజు సాంబశివరావు, పోలాసి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : హై 5 యూత్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు డాక్టర్ పివిపి అంజనీకుమారి పుట్టినరోజు సందర్భంగా హై 5 యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ శనివారం నిర్వహించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు బంటుమిల్లి లాకుల పక్కన గుడిసెలు వేసుకొని నివసిస్తున్న 40 నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, అదే విధంగా సుమారుగా 70 మందికి అన్నదానాన్ని నిర్వహించినట్లు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గోత్రు నాగబాబు తెలిపారు. హై 5 యూత్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ కొల్లిపర అనసూయ పార్థసారధి, ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోత్రు నాగబాబు, సెక్రటరీ కళివరపు రంగారావు తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

హేమప్రకాష్ సత్కారం

ప్రజాశక్తి - పామర్రు : పామర్రు మండలం ఉండ్రిపూడి పిఎసిఎస్. చైర్మన్ గా కొమ్మని బోయిన హేమ ప్రకాష్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రాపర్ల, జమీ దగ్గుమిల్లి, పోలవరం గ్రామాల ప్రజలు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కొమ్మని బోయిన హేమప్రకాష్ ను పూలమాలతో ఘనంగా సత్కరించారు.



ముఖం చాటేసిన వర్షం.. సాగు కష్టం

ప్రజాశక్తి-గన్నవరం : వర్షాలు ముఖం చాటేసాయి. వానలు పడితేనే పూర్తిస్థాయిలో వరి సాగే పరిస్థితి ఉంది. గన్నవరం మండలంలో సాగుకు అవసరమైన వర్షం లేదు. ఖరీఫ్‌పై సాగుదార్లు అయోమయంలో ఉన్నారు. రుతు పవనాలు వెనక్కిపోవడంతో సరైన వర్షాలు లేక వరి నార్లు ఎండుతున్నాయి. బోర్ల కింద నారు బాగానే ఉన్నా సాగుకు నీరు లేకుంటే ఉపయోగం ఉండదని అంటున్నారు. మెట్ట గ్రామాల్లోని 50 సాగు నీటి చెరువులు చుక్కనీరు లేక ఖాళీగా ఉన్నాయి. పోలవరం నుండి మోటార్లతో నీటిని మళ్లిస్తారని ఎదురు చూస్తున్నారు. అయితే విద్యుత్ సరఫరా సమస్యగా మారింది. మండల17 వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. ఏలూరు కాలువ కింద ఉన్న ఏడు గ్రామాల్లో ఏడు వేల ఎకరాల్లో వరి వేస్తారు. కాలువకు నీరు విడుదల చేశారు. నీరు పంట కాలువలకు ఎక్కాలంటే మరింత పెంచాలి. కానీ తక్కువగా నీరు విడుదల చేయడంతో రైతులు సాగుకు ఆలోచిస్తున్నారు. ఇంకో పది రోజుల తర్వాత పనులు ఆరంభం అవుతాయని చెప్పారు. ఇక మెట్ట గ్రామాల్లో చెరువులకు నీరు రాకుంటే సాగులేనట్లే అంటున్నారు. వర్షాలు బాగ పడి చెరువులతో



పాటు కుంటలు, పొల్లాలో నీరు వస్తే రైతులు పనుల్లోకి దిగుతారు. లేకుంటే మెట్ట పైర్లు వేయడం తప్ప మరొకటి ఉండదు. ముస్తాబాద, సూరంప ల్లి, గొల్లనపల్లి, చిక్కవరం, తెంపల్లి గ్రామాల్లో చెరువులకు పోలవరం నీరొస్తే నాట్లు పడతాయని సాగుదార్లు చెప్పారు. నారు మడులు ఎండిపోతుండటంతో వాటిని కాపాడుకునేందుకు నీరు లేక అవస్థలు పడుతున్నారు. విత్తనాల కొరతను ఎదుర్కొంటున్నారు.

నీరు లేకుండా సాగు కష్టమే.. తిరుపతయ్య, రైతు,

నీరు లేకుండా వరి సాగు కష్టమే. కాలువకు నీరు వదిలినా పంట కాలువకు ఎక్కడం లేదు. మోటార్లతో పెట్టాలంటే ఖర్చు అధికమవుతోంది. ఆయిల్ ఖర్చు పెరగడంతో ఇంజన్ల ఖర్చు పెరుగుతుంది. వర్షాలు పడితేనే రైతుసాగు చేయడాని కి వీలుంటుంది.

ఈసారి రైతులకు ఆదిలోనే ఇబ్బందులు: పిచ్చియ్య,

ఈసారి ఆదిలోనే రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. విత్త నాల కొరతతో అవస్థలు పడ్డాం. సాగు నీటి కొరత వెంటాడుతోంది. కాలువకు పూర్తి స్థాయిలో నీరు రాలేదు. చెరువుల్లో రు లేదు. సాగుఏవిధంగా జరుగుతుందో తెలియడం లేదు. ఏలూరు కాలువకు పూర్తి స్థాయిలో నీ రు వదిలితే కొంత ఉపయోగం ఉంటుంది.

చెరువులన్నీ పోలవరం నీటితో నింపాలి.. కైలే ఏసుదాసు,

వర్షాలు పడని కారణంగా మెట్ట గ్రామాల్లోని చెరువులన్నీ పోలవరం నీటితో నింపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. చెరువుల్లోకి నీరు రాకుండా సాగు జరగదు. ఇప్పటికే నెల రోజులు ఆలస్యమవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పోలవరంనీరు చెరువుల్లోకి వస్తే సాగు చేపడతారు. కా లువ కింద గ్రామాల్లో పంట కాల్వలకు నీరెక్కాలా నీరు విడుదల చేయాలి. రైతుల ఇబ్బం దులు తొలగించడానికి చర్యలు తీసుకోవాలి.



మాట్లాడుతున్న పేర్ని నాని

ఇచ్చిన హామీలు అమలు చేయాలి : వైసిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో చంద్రబాబు పాలన అసత్యాలు మోసాలతో కూడిన పాలన అని మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య(నాని) తీవ్ర విమర్శ చేశారు. అవనిగడ్డ లోని వైసిపి కార్యాలయం వద్ద బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నాని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కనపెట్టి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలను పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. తల్లికి వందనం లోకేష్ ఆలోచనలో పుట్టుకొచ్చిన పథకమని, రాష్ట్రమంతా ఉచిత బస్సు అంటూ ప్రచారం చేసుకొని ఇప్పుడు జిల్లాలకే పరిమితం అంటూ నిస్సిగ్గుగా మాటలు మారుస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎంత గొప్పగా పాలన చేశారు... ఇప్పుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఏవిధంగా మోసం చేస్తున్నారో ప్రజలకు వివరించాలన్నారు. సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ అవనిగడ్డ-కోడూరు రోడ్డుని పర్సెంటేజీల కోసం ఏడాది పాటు పనులు ఆపించిన ఘనత ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్‌కి దక్కుతుందన్నారు. అదేవిధంగా ఎదురుమొండి, ఏటి మొగ వంతెనకు నిధులు మంజూరైన ఎందుకు నిర్మాణం చేపట్టడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక, బందరు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథం, పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్, పెనమలూరు నియోజకవర్గం దేవ భక్తుని చక్రవర్తి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కాళీ, గుడివాడ నియోజకవర్గం పార్టీ నాయకులు శశి భూషణ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

గుడివాడలో మళ్లీ సత్తా చాటుతాం : వైసిపి

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్ హాలోలో ఏర్పాటు చేసిన వైసిపి సభకు ముఖ్య నాయకలు ఎవరు పాల్గొనలేదు. అయితే పార్టీ నాయకలు అధిక సంఖ్యలో హజరైయ్యారు. శనివారం సాయత్రం రీకాలింగ్ చంద్రబాబు, బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీపై వైసిపి నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) హజరు కాలేదు. ఈ సభలో పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను మాట్లాడుతూ టిడిపి, జనసేన నాయకులు ఎన్ని అంటకాలు సృష్టించిన వైసిపి నాయకత్వం భారీగా రావడం తమకు ఎంతో అనందంగా ఉందన్నారు. టిడిపి పాలనపై ప్రజలు తిరగుబాటు చేసి మళ్ళి జగన్‌మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేయడం ఖాయమన్నారు. గుడివాడలో మళ్ళి కొడాలి నాని తన సత్తా ఏమిటో చూపిస్తారన్నారు. అనారోగ్య సమస్య వల్ల అయన సభకు హజరు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, నందివాడ ఎంపిపి పెయ్యిల ఆదాం, జిల్లా నాయకులు మెరుగుమాల కాళీ, అద్దేపల్లి పురుషోత్తం, అబూ, జాన్‌విక్టర్, తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న వైపిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను

చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలి

మృకండ లగ్జరీ వెడ్డింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభంలో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశంలో చేనేత ఉత్పత్తులు తయారు చేసే కళాకారులు విస్తృతంగా ఉన్నారని, వారికి తగినంత ప్రోత్సాహం లేకపోవడం వల్ల క్రమేపీ వారి సంఖ్య తగ్గిపోతోందని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి అన్నారు. విజయవాడ గురునానక్ రోడ్‌లోని ఎన్‌ఎసి కల్యాణ వేదికలో ఎన్‌ఎసి గ్రూప్ ఆధ్వర్యంలో మృకండ లగ్జరీ వెడ్డింగ్ ఎగ్జిబిషన్ మాన్సూన్ ఎడిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌ను పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, కృష్ణా జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ, ఎగ్జిబిషన్ నిర్వాహకులు నల్లూరు మాధవి, నల్లూరు చరిత శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. స్టాల్స్‌లో ఉన్న వివిధ రకాల చేనేత చీరలు, డ్రెస్సులు, ఆభరణాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ మనదేశంలో చేనేత వస్త్రాలు తయారు చేసే కళాకారులూ ఎంతో మంది ఉన్నారని, వారు తయారు చేసిన వస్త్రాలకు ఆదరణ లేక, తగిన ప్రోత్సాహం లభించక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చేనేత రంగంపై ఆధారపడి జీవనోపాధి పొందే వారి సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూ వస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితిలో ఎన్‌ఎసి కల్యాణ వేదికలో మాధవి, చరిత ఆధ్వర్యంలో చేనేత వస్త్రాలు, చేనేత కళాకారులను ప్రోత్సహిస్తూ ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విభిన్న రకాల చేనేత వస్త్రాలను ప్రదర్శనలో ఉంచారని, ఆ వస్త్రాల్లో చేనేత కార్మికుడి పనితనం కనిపిస్తోందని తెలిపారు. నెలలు తరబడి కష్టపడి చేనేత వస్త్రాలను తయారు చేసే కార్మికులను ప్రోత్సహించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. గద్దె అనురాధ మాట్లాడుతూ సిల్క్, ఖాదీ, బెనారస్ ఇలా విభిన్న రకాల వస్త్రాలు ప్రదర్శనలో ఉన్నాయన్నారు. డబల్ ఇక్కత్, పైతని, పట్టు, ఉప్పాడ చీరలు, డ్రెస్లు, డ్రెస్ మెటీరియల్స్, ఆభరణాలు ప్రదర్శనలో కొలువుదీరాయన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకురాలు నల్లూరు చరిత మాట్లాడుతూ ప్రదర్శనలో మొత్తం 35 స్టాల్స్ ఏర్పాటు చేశామని, చెప్పారు. శనివారం, ఆదివారం ఉదయం పదిన్నర నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. చేనేత కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశామని అన్నారు.



ఎగ్జిబిషన్ ప్రారంభించి వస్త్రాలు చూస్తున్న కలెక్టర్ నాగరాణి

ఇంద్రకీలాద్రికి సులభంగా చేరుకునేందుకు ఏర్పాట్లు

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రికి యాత్రికులు సులభంగా చేరుకోవడానికి అన్ని మార్గాలు సుగమం చేసే పనిలో ప్రభుత్వ శాఖల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ తెలిపారు. శనివారం దేవస్థాన కార్యాలయంలో నగర పోలీస్ శాఖ అధికారులు, దేవస్థానం సిబ్బంది, వైదిక సిబ్బందితో జరిగిన సమావేశంలో ఈవో మాట్లాడారు. హైదరాబాద్ వంటి ప్రాంతాల నుండి కొన్ని గంటల్లోనే యాత్రికులు విజయవాడ చేరుకుని కుమ్మరి పాలెం సెంటర్ నుండి దేవస్థానం పైకి చేరుకోవడానికి ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో కొండమీదకు ప్రత్యామ్నాయ మార్గంతో పాటు, ఘాట్ రోడ్ ఎంట్రన్స్‌లోని టోల్ గేట్ మార్పు వంటి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. మునిసిపల్ ఆఫీస్ వద్ద హోల్డింగ్ ఏరియా అభివృద్ధి, కనకదుర్గ నగర్, దుర్గాఘాట్‌లో ఇన్ఫర్మేషన్ సెంటర్స్ ఏర్పాటు, యాత్రికుల సౌకర్యార్థం పాలనా వికేంద్రీకరణలో భాగంగా కొండ దిగువునే మెరుగైన సౌకర్యాల ఏర్పాట్ల గురించి పోలీస్ అధికారులకు వివరించిన్నట్లు ఇఒ తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు జి.రామకృష్ణ, దుర్గారావు, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ కోటేశ్వరరావు, రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై యాత్రికుల రద్దీ

విజయవాడ సిటీ : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ దేవస్థానంలో ఆషాడ సారె మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం దుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పణకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది తరలిరావడంతో ఇంద్రకీలాద్రి కిటకిట లాడింది. తెల్లవారు జాము నుండే యాత్రికుల రద్దీ పెరగడంతో ఆలయ ఈవో శీనా నాయక్ స్వయంగా పర్యవేక్షించి, సిబ్బందికి సూచనలు చేశారు. యాత్రికుల రద్దీ దృష్ట్యా రూ.500ల టికెట్ల అమ్మకాలు నిలుపుదలచేసి అంతరాలయ దర్శనం రద్దుతో సామాన్య యాత్రికులకు వేగంగా దర్శనం కల్పించారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రాంతాల నుండి సుమారు 1000మందికి పైగా యాత్రికులు ఆషాఢ సారె సమర్పణకు వన్‌టౌన్ వినాయక టెంపుల్ నుండి ఊరేగింపుగా ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. ఉచిత ప్రసాదం, అన్న ప్రసాదం అందరికి అందేలా ఆలయసిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆందోళనలు



విజయవాడలోని సత్యనారాయణపురం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజలకు ఉరితాళ్లుగా తయారయిన స్మార్ట్‌మీటర్లను ఇళ్లకు బిగించనీయకుండా ఆపగలిగే దమ్ము, ధైర్యం, చిత్తశుద్ధి నగరంలోని ఎమ్మెల్యేలకుందా అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ ప్రశ్నించారు. బలవంతంగా స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించవద్దని, వాటిని వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణతో పాటు వ్యక్తిగత అర్జీలతో కూడిన వినతిపత్రాన్ని 31వ డివిజన్ అంబేద్కర్ కాలనీకి చెందిన ప్రజలతో కలిసి సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు సత్యనారాయణపురం విద్యుత్ సబ్ స్టేషన్ ఎ.ఇకి శనివారం అందజేశారు. స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు చేసిన నినాదాలు హోరెత్తాయి. సబ్ స్టేషన్ ముందు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కొద్ది సేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, ఆయన తనయుడు మంత్రి లోకేష్ గత ప్రతిపక్షంలో ఉన్న సమయములో అన్ని వర్గాల ప్రజలకు భారంగా తయారయిన స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేస్తుంటే వాటిని పగలకొట్టమని బహిరంగంగా మాట్లాడిన వారు కార్పొరేట్ దిగ్గజం ఆదానీ, షిర్డీశాయి కంపెనీలకు టోకుగా అమ్ముడుపోయి దొంగచాటుగా,బలవంతంగా ఇళ్లకు బిగించడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికయినా స్మార్ట్‌మీటర్ల పట్ల ప్రజల నుంచి వ్యక్తం అవుతున్న వ్యతిరేకతను గుర్తించి, గమనించి, వాటిని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్‌మీటర్ బిగించిన సింగ్‌నగర్‌లో ఒక పిండిమర ఉన్న ఇంటికి రూ.ఏడు వేల నుంచి రూ.26 వేలు, గాంధీనగర్‌లో ఒక చిన్నపాటి కుటీర పరిశ్రమకు రూ. 36 వేల నుంచి ఏకంగా లక్ష వరకు విద్యుత్ బిల్లులు వచ్చాయని, ఆయా ప్రాంతాల్లో కూడా బిల్లులు వస్తున్నాయని, చెల్లించలేక విద్యుత్ వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శివర్గ సభ్యులు కె దుర్గారావు, నాయకులు టి.ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ సిటీ :** స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిట అదనపు బారాలను మోప వద్దంటూ సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్య బాబు టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమ నగర శాఖ ఆధ్వర్యంలో భవానిపురం పాత హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. గృహ యజమానుల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించవద్దంటూ సిపిఎం నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం ఫ్లోర్ లీడర్, పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు మీడియాతో మాట్లాడారు. అనంతరం కరెంట్ వినియోగదారుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను విద్యుత్ శాఖ అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఇవి నారాయణ, ఎస్.సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు **నందిగామ :** పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం నందిగామలో 11, 12 వార్డుల్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, కె.గోపాల్, నందిగామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



భవానీపురంలో వినతిపత్రం అందజేస్తున్న సత్యబాబు

జీవిత బీమాపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జీవిత బీమా పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు శనివారం సబ్సే పెహ్లే లైఫ్ ఇన్సూరెన్స్' పేరుతో నగరంలో బీమాపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా భీమా అవగాహన కమిటీ సభ్యులు. ఈశ్వర్ మాట్లాడుతూ నేషనల్ ఇన్సూరెన్స్ అకాడమీ డిసెంబర్ 2023 అధ్యయనం ప్రకారం, భారతదేశం ఎక్కువ జీవిత బీమా రక్షణ లోటు ఎదుర్కొంటుందన్నారు. ఇది 2019లో 83 శాతం నుండి 2023లో 87 శాతానికి పెరిగింది. ఈ లోటు 18-35 సంవత్సరాల వయస్సు గల వారిలో మరింత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇది 90శాతం మించిందని, ఈ పెరుగుతున్న లోటు కుటుంబాల ఆర్థిక భద్రత మరియు ఆకాంక్షలకు తీవ్రమైన ముప్పు కలిగిస్తుందన్నారు. ప్రధానంగా, ఈ ప్రచారం పొదుపులు పెట్టుబడులకు ప్రాధాన్యత ఇస్తూ ఆర్థిక రక్షణను తిరస్కరించే సాధారణ అలవాటును సవాలు చేస్తుందన్నారు. జీవిత బీమా ఏదైనా సురక్షితమైన ఆర్థిక ప్రణాళికకు ప్రారంభంగా ఉండాలని ఇది నొక్కి చెప్తుందని, పిల్లల విద్య,ఇంటి యాజమాన్యం మరియు పదవీ విరమణ వంటి ఎక్కువ కాలం లక్ష్యాలకు బలమైన పునాది అందిస్తుందన్నారు. వినియోగదారులలో ప్రవర్తనా మార్పును పెంచడానికి, జీవిత బీమా పరిష్కారాల గురించి అవగాహన మరియు వ్యాప్తిని పెంచడానికి ఈ ప్రచారం ఏడాది పొడవునా ప్రణాళిక చేయబడిందని, టెలివిజన్, డిజిటల్, ప్రింట్, అవుట్‌డోర్ మొదలైన బహుళ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అమలు చేయబడుతుందని చెప్పారు.

అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్‌ను ప్రవేశపెట్టిన క్రాంప్టన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కొనసాగించడం ఓ సవాలుగా మారిన సమయంలో, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఆవిష్కరించిన అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్ ఈ అవసరానికి సమర్థమైన పరిష్కారంగా నిలుస్తోందని హెడ్ కేతన చౌదరి అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇది బిజీగా వుండే, ఆరోగ్యంపై దృష్టి కలిగిన వినియోగదారుల కోసం రూపొందించిన ఈ తదుపరి తరం కాంపాక్ట్ ఉపకరణం, అన్నారు. 'హెల్తీ ఛాయిసెస్ మేడ్ ఈజీ' అనే నినాదానికి అనుగుణంగా, రోజువారీపోషణ అవసరాలను సులభతరం చేయడాన్ని లక్ష్యంగా తీసుకుందని తెలిపారు ఆధునిక వంటగదులకు సజావుగా సరిపోయేలా ఆలోచనాత్మకంగా రూపొందించబడిందని తెలిపారు. భారత మార్కెట్‌లో విశాలమైన వినియోగదారుల ఆదరణను పొందిన విశ్వసనీయ బ్రాండ్‌గా ఉందని తెలిపారు. క్రాంప్టన్ ప్రవేశపెట్టిన అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్‌అనేది ఆరోగ్యకరమైన జీవనశైలిని సులభతరం చేయడానికి రూపొందించిన ఆధునిక, నమ్మదగిన పరిష్కారం అన్నారు..శక్తివంతమైన 400 వాట్ల మోటార్‌తో, ఈ సొగసైన బ్లెండర్ తక్కువ సమయంలో గరిష్ఠ ఫలితాలను అందిస్తూ సౌలభ్యం, సామర్థ్యాన్ని సమర్థవంతంగా మిళితం చేస్తుందన్నారు. రోజువారీ ఆరోగ్యకరమైనభోజన తయారీని సులభతరం చేయడం ద్వారా, క్రాంప్టన్ వ్యక్తిగత ఆరోగ్యం లక్ష్యాలకు తోడ్పడడమే కాకుండా, పోషణ, శ్రేయస్సు, సమతుల్య జీవనశైలి వైపు వినియోగదారుల దృష్టిని మారుస్తూ, ఒక అర్థవంతమైన మార్గదర్శకుడిగా నిలుస్తోందని తెలిపారు. క్రాంప్టన్ అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్ ఇప్పుడ 5,299 ఎంఆర్‌అంపి.తో అందుబాటులో ఉందని అన్నారు.

వరి సాగులో పాముపొడ తెగులు నియంత్రణకు బేయర్ ఫెలుజిత్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి జీవ శాస్త్ర రంగాల్లో కీలక సామర్థ్యాలు కలిగిన సంస్థ బేయర్, వరి సాగులో పాముపొడ తెగులు నుంచి అన్ని మొక్కల భాగాలకు రక్షణ కల్పించడానికి వినూత్న శిలీంద్ర సంహారిణి అయిన ఫెలుజిత్‌ను రూపొందించినట్లు బేయర్ క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ఉత్పత్తి జూలై నెల నుంచి ముఖ్యమైన వరి పండించే రాష్ట్రాలన్నింటిలో అందుబాటులో ఉంటుందని చెప్పారు. తెగుళ్ళ, వ్యాధుల నుంచి పెరుగుతున్న సవాళ్లతో వ్యవసాయ రంగం పోరాడవలసి వస్తున్న పరిస్థితుల్లో.. నేలలో ఉద్భవించే ఈ నిరంతర వ్యాధిని రైతులు ఎదుర్కొనే విధానాన్ని మార్చడానికి పెన్‌ఫ్లూఫెన్, టెబుకోనజోల్‌లను కలిపిన ప్రత్యేకమైన ఫార్ములాతో సిద్ధంగా ఉందన్నారు. దీనిని వినియోగిస్తే దాని ద్వంద్వ చర్య ద్వారా మొక్క దేహం అంతటా పాముపొడ తెగులు పెరుగుదలను సమర్థవంతంగా నిరోధిస్తుందన్నారు. రైతులకు పంట దిగుబడి నాణ్యతను పెంచే నమ్మకమైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. ప్రస్తుత మార్కెట్ ప్రమాణాల కంటే రెండు రెట్లు ఎక్కువ ఉండే ఉన్నతమైన సామర్థ్యాన్ని ఒక్క బేయర్ ఫెలుజిత్ స్ప్రే అందిస్తుందన్నారు. రైతులు అనేక రకాలను వినియోగించాల్సిన అవసరం, భారం లేకుండా సమర్థవంతమైన వ్యాధి నియంత్రణను సాధించవచ్చునని చెప్పారు. ఫెలుజిత్ యూఎస్‌పి దాని ద్వంద్వ క్రియ ఫార్ములాలో ఉంది, పొడ తెగులుకు కారణమయ్యే ప్రధాన జీవి అయిన రైజోక్టోనియాను ఎదుర్కోవడానికి రెండు క్రియాశీల పదార్థాల బలాలను ఇది మిళితం చేస్తుందన్నారు. ఈ వినూత్న విధానం ప్రభావవంతమైన నియంత్రణను నిర్ధారించడమే కాకుండా అప్లికేషన్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు మద్దతు ఇస్తుందని చెప్పారు.